

# అపార్థం...

రచన : శ్రీమతి సి. మాణిక్యం.

ఆలోచించడం మానవలక్షణాలలో ఒకటి అయితే-

అన్నివిషయాల్లో తరచి, తరచి ఆలోచించే వారెందరో అంటే కొందరు మాత్రమే!

పరిమితి-పరిణామంగల జీవితం అందరూ కావాలంటూ ఆలోచించరు. తరగని కోరికలు సముదాయంలోనే రావాలి, తీరాలి అంటూ ఆక్రోషిస్తోంది మానవజన్మ.

తన శ్రీమతి ఆలోచిస్తూ కూర్చోవడం ఇబ్బంది కలిగించింది శివప్రసాద్‌కు. చివరికి వుండలేక ఏమిటోయ్ అంత సుదీర్ఘాలోచన అని అడిగేసి ఎదురు కుర్చీలో కూర్చున్నాడు. భర్త ప్రశ్నకు ఈలోకంలో పడి బరువుగా నిట్టూర్చి-

"నా మిత్రురాల కోసం" అన్నది.

"హుం, ఈజిట్?"

"శ్రీదేవి నా క్లాస్‌మేట్, అంటె రూంమేట్ కూడ ఆవిడ రెండు సంవత్సరాల వెనుక తన బావనే పెళ్ళి చేసుకుంది. "తరువాత?" అడిగాడు శివప్రసాద్"

"ఇట్ ఈస్ టూ మిసరబల్" చెప్పలేనట్లు గుడ్ల నీరు కార్చింది భార్య.

ఏడవక ఆ సంగతేదో చెప్పరాదూ? అన్నాడు శివప్రసాద్.

"అతను కారు ఏక్సిడెంట్‌లో మరణించాడు. తన భర్తపై ఎన్నో ఆశల్ని పెంచుకున్న శ్రీదేవి జీవితం మోడులా మారిపోయిందండీ! ఇప్పుడు దాని గుండెల్లోని ఆవేదనను చెప్పలేను" బాధతో మెలికలు తిరిగిపోతూ అన్నది. కాసేపు మౌనందాల్చింది.

"చూడండి! శ్రీదేవిని యిక్కడికి తీసుకొచ్చి కొన్నాళ్ళు వుంచితే?" భర్త ముఖాన్ని చూస్తూ అడిగింది.

"నీ యిష్టం, నేను నీ యిష్టానికి అడ్డుకాను."

"చాలా సంతోషం అని అంది" శివప్రసాద్ భార్య.

రానే వచ్చింది శ్రీదేవి. నీలిమ శివప్రసాద్‌ల ధ్యేయం, ఆమె పూర్వంలా నవ్వుతూ తిరగాలి పదికాలాల పాటు చల్లగా బ్రతకాలి అన్నదే! భర్త ఒక్క నిమిషం కూడా స్మరణకు రాకుండా వుంచటానికి ఆ దంపతులు శ్రీదేవికి కావలసిన పుస్తకాలు సినిమాలు అబ్బ! ఒకటేమిటి అన్ని హంగుల్ని సమకూరుస్తున్నారు. అయినా ఆమె నిర్లిప్తత ఉదాశీనం తప్ప యింకేం లేదు, నీలిమకు మనసంతా ఆదోలా వుంది.

సాయంత్రం ఆఫీసు నుంచి భర్త రాగానే, కాసేపు శ్రీదేవిని షికారుకి తీసుకెళ్ళండి అన్నది నీలిమ.

"నేనా! నివ్వెరబోతూ అన్నాడు శివప్రసాద్".

"అలా అయిపోయారేం? పరవాలేదు. తీసుకెళ్ళండి అని అన్నది నీలిమ.

"ఇంకేం చెప్పవద్దు, ఇది రాజాజ్ఞ అనేలా చూసింది నీలిమ"

"బై ఆర్డర్" అంటూ అంగీకరించాడు భర్త.

మాంత్రికంగానే రాజాపార్కు చేరుకున్నారు శివప్రసాద్-శ్రీదేవి.

పూల పరిమళం ఆమెకు వినూత్న హాయిని రేపుతున్నాయి. కోరికలతో శరీరం దహించేలా అయిపోయింది. ఎదురుగా కూచున్న శివప్రసాద్‌ను చూచింది.

"ఆలా తన భర్త కూర్చుంటే? ఎంత సుమధురంగా జీవిత మకరందాన్ని తనివితీరా ఆస్వాదించవచ్చు యిలా మనసులో ఊహించుకు పోతూవున్న శ్రీదేవిని-

"మౌనంగా వున్నారు" ప్రశ్నించాడు శివప్రసాద్,

"ఎవరు?" అప్రయత్నంగా ఎదురు ప్రశ్నించింది శ్రీదేవి.

"ఇద్దరం కూడా!" అంటూ పకపకా నవ్వేశాడు. శివప్రసాద్.

"ఈ పట్నంలో అన్నీ వున్నాయి ఒకటి మాత్రం తక్కువ, అదేమిటో చెప్పండి శ్రీదేవిగారూ?

"ఎన్నివున్నా, ఏదో తక్కువ వున్నట్లు ఫీలవడం,"

"ఇట్-ఈస్-నేచురల్" అన్నది.

"ఎస్. యు. ఆర్. రైట్"

మరి కాసేపు పిచ్చాపాటి మాటల అనంతరం ఇంటి దోవ తీసారు.

♦ ♦ ♦

"శ్రీదేవీ! సినిమాకెళ్దాం పద!"

"అబ్బ! రోజూ అదేపనా?"

"ఇంట్లో ఒంటరిగా కూర్చుంటే-కథల ఆలోచన్లు రావా?"

"నేను రాలేను నీలిమా!"

"అబ్బె అదేం కుదరదు, బి. రడీ!"

"నో...నో! అయ్ కాంట్!"

"ఈ నీలిమ ఎమర్జన్సీ డిక్లేర్ చేసాక...అని ఏదో ఆమె అనబోతున్న తరుణంలో శివప్రసాద్ వచ్చి పడ్డాడు అక్కడికి.

"టికెట్లు రిజర్వ్ చేసారా?" భర్తను అడిగింది నీలిమ.

"నీలిమాదేవిగారి ఆజ్ఞను వుల్లంఘించే శక్తి-మా ఇంట్లో ఎవరికి వుంది?" చిలిపిగా అన్నాడు.

భర్తనూ, శ్రీదేవినీ అతి బలవంతంగా సినిమాకు పంపించి-తనుమాత్రం వుండిపోయింది నీలిమ.

* * *

రోజులు గిరగిరం ముందుకు తిరిగేస్తున్నాయ్! శ్రీదేవి శివప్రసాద్‌లు, అత్యంత సన్నిహితులు అయిపోయారు. అసలు ఒకరినొకరు చూచుకోకుండా వుండలేని స్థితికి వచ్చారు.

భార్య నీలిమాకు వారిమీద రవ్వంత కూడా అనుమానం లేదు. భర్త హద్దులు దాటడని ఆమె పరిపూర్ణ నమ్మకం! శ్రీదేవి విషయంలో కూడా ఆమె భ్రమ అదే!

♦ ♦ ♦

శ్రీదేవి వెళ్ళిపోయి వారం రోజులయ్యింది. అప్పటి నుంచి శివప్రసాద్ అదోలా వ్యవహరించడం, నీలిమా

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు
ఆధారపడునవి
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
★
గర్భపోషణకు, సుఖ ప్రసవమునకు
గర్భ రక్షక
★
వేవిళ్ళకు, మలబద్ధకమునకు
మాదీఫల రసాయనం
★
ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి
సౌభాగ్య శొంఠి
★
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు - 600 014.
ఏజెంట్లు :—
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)
విజయవాడ.

గమనించక పోలేదు

అప్పుడే తపాలా బంట్రోతు తెచ్చి ఇచ్చిన కవర్ని చించి ముద్దై వున్న వుత్తరాన్ని లోనుంచి తీసి చదవ సాగింది నీలిమా.

"నీలిమా! వందనాలు"

నీ ఆతిథ్యం అభినందనీయం, హర్ష దాయకం! తన భర్తని ఎదుట ఆడదాన్తో స్వేచ్ఛగా తిరగటానికి ఏ స్త్రీ అంగీకరించదు. నా కోసం–నీ భర్తకు స్వేచ్ఛ నిచ్చావు అందుకు నిన్ను అభినందిస్తున్నాను.

ఒకే వయస్సులోగల స్త్రీ పురుషులు ఎంత పవిత్రంగా మెలగాలి అని ఆశించినా–పరిస్థితులు ఎదురు తిరిగి వాతావరణం వారిని బానిసపట్టు చేస్తాయి! ఎంత నిగ్రహ శక్తితో మేము తిరిగినా–మా వయసు, మమ్మల్ని తనకు బానిస చేసింది.

తప్పులు ఏ విధంగా చేసినా అది తప్పు–తప్పే! ఇంటి దీపం అని ముద్దు పెట్టుకుంటె ముఖం కాలక తప్పదు.

ఇప్పుడు నీ భర్త బిందు–నా గర్భంలో ఎదుగుతుంది. నిజం చెప్పాలంటె నాకు నువ్వు మేలు చేశావనే అంటున్నాను. నా వంటూ ఒక నిధిని ఇప్పించావు.

క్షమించమని అడిగే అర్హత నాకు లేదు నన్ను అపార్థం చేసుకున్నా అర్థం చేసుకొన్నా ఒకటె! ఆత్మవంచనకు దిగజార లేదనే, వుద్దేశ పూర్వకంగా విషయం రాశాను.

ఇక వుంటా! "నీ శ్రీదేవి"

చదవడం ముగించి కవర్లో వుత్తరాన్ని పెడుతున్న తరుణంలో శివప్రసాద్ వచ్చాడు. "శ్రీదేవి వుత్తరంతో అన్నీ విశదమయింది" అనేలా భర్తను చూచి వంటగదికి నడిచింది నీలిమా.

బట్టలు మార్చి బాత్‌రూమ్‌కేసి నడుస్తున్న శివప్రసాద్‌ని శ్రీదేవి వుత్తరం టేబిల్‌పై అదోలా చూస్తూ నిలిచిపోయింది.



# గీత...

* రచన: శ్రీ సుసర్ల సర్వేశ్వర శాస్త్రి *

ఏం గీతా అలావున్నావు?...లాలనగా అడిగాడు జయానంద్ భార్యని.

ఏం లేదండి! తెగ బోర్ కొడుతోంది. ఎక్కడికైనా వెళ్లోద్దాం మండి. అంది ముద్దుగా.

ప్రతీ నెలా అలవాటేగా? దేవిగారు ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళ్ళొచ్చు అన్నాడు ఆమెను కౌగిట్లోకి తీసుకుంటూ.

ఎప్పుడూ ఒంటరిగా వెళ్ళాలంటే బోర్ కొడుతోంది. ఈ మాటు జంటగా వెళదాం అంది, అతని ఎదపై తలవాల్చి.

పిచ్చి గీతా! నీ కోర్కె నాకు తెలియక కాదు. ఇక్కడ బిసినెస్ వ్యవహారాల్లో తీరికే ఉండటంలేదు. అంతేగాక అకస్మాత్తుగా కేంపులు వెళ్ళవలసి వస్తోంది. మనం ఈ సమయంలో ఎంత కష్టపడి పనిచేస్తే అంత త్వరగా మేనేజర్ ప్రమోషన్ వస్తుంది. అంతవరకూ దేవిగారికి ఈ శ్రమ తప్పదు అన్నాడు ఆమె బుగ్గపై తమకంగా స్పృశిస్తూ.

మీరు ఎప్పుడూ ఇంతే! ఏవో మాయ మాటలు చెప్పి, చిలిపి చేష్టలతో మత్తెక్కించి తప్పించుకుంటూ ఉంటారు. ఈ సారికి వదిలేసినా వచ్చేమారు వదలను అంది. అతని క్రాఫింగ్ సరిచేస్తూ.

తప్పక రావడానికే ప్రయత్నిస్తాను. ఈ మాటు ఏ ఊరు వెళుతున్నావు? అన్నాడు పౌడరు రాసుకుంటూ.